నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

బుధవారం 20 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 20, 2023
VIKARABAD
పేజీలు : 8
PAGES



## శ్రీవారూ..

# మీరెందుకు దూరం !

**కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలకు పురుషులు విముఖత**

- సంసార జీవితంపై తొలగని అపోహలు
- గడచిన నాలుగున్నరేండ్లలో రంగారెడ్డి జిల్లాలో జరిగిన ట్యూబెక్టమీ ఆపరేషన్లు 58,055
- వేసెక్టమీ ఆపరేషన్లు 89 మాత్రమే..
- జిల్లాలో ఈ నెల 24 వరకు వేసెక్టమీ శస్త్ర చికిత్స పక్షోత్సవాలను నిర్వహిస్తున్న వైద్యారోగ్య శాఖ
- ఈ నెల 23 వరకు ప్రత్యేక వేసెక్టమీ క్యాంపుల నిర్వహణ

7

వైద్యశాస్త్రం కొత్తపుంతలు తొక్కుతున్నా.. పురుష పుంగవుల్లో అపోహలు, అనుమానాలు తొలగడం లేదు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు పురుషులు దూరంగా ఉంటున్నారు. కుటుంబ నియంత్రణ అంటే మహిళలకు సంబంధించిన అంశంగా సమాజంలో నాటుకుపోయింది. గర్భస్తం నుంచి బిడ్డ ప్రసవం వరకు ఎంతో వేదనను అనుభవిస్తున్న 'అమ్మ'.. శస్త్ర చికిత్స సమయంలో మరోమారు కడుపు కోతకు గురవుతున్నది. గడిచిన నాలుగున్నరేండ్లలో రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా 89 మాత్రమే వేసెక్టమీ ఆపరేషన్లు జరుగగా.. 58,055 ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు జరగడం ఇందుకు నిదర్శనం. వేసెక్టమీ ఆపరేషన్లపై చైతన్యపర్చడంలో భాగంగా ఈనెల 24 వరకు జిల్లా వైద్యారోగ్య శాఖ వేసెక్టమీ శస్త్ర చికిత్స పక్షోత్సవాలు ఉండగా, ఈనెల 23 వరకు ప్రత్యేక వేసెక్టమీ క్యాంపులను సైతం నిర్వహిస్తున్నది.

– రంగారెడ్డి, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ)

- ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు
- లీజుకిచ్చే విధానంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం
- అనుమతిలేని ప్రాంతాల్లో అక్రమంగా గనుల తవ్వకాలు, సర్కారుకు రూ.కోట్లలో నష్టం
- ప్రస్తుతం ఏడాదికి చిన్న, పెద్ద తరహా గనుల వల్ల రూ.74 కోట్ల రెవెన్యూ
- మంజూరుకాని గనుల తవ్వకాల అనుమతులు
- జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో వెయ్యికిపైగా దరఖాస్తులు

8



## పెండింగ్‌లోనే..

# గనుల ఈ-వేలం..

వికారాబాద్ జిల్లాలో గనుల నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రభుత్వం లీజు విధానంతో గనుల తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నది. ఈ లీజు పద్ధతి వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతున్నదని జిల్లాయంత్రాంగం భావించి ఈ-వేలం పద్ధతికి కసరత్తును పూర్తి చేసి, ప్రభుత్వానికి ప్రతిపాదనలను అందజేసింది. గనుల ఈ-వేలం విధానానికి మాత్రం ప్రభుత్వం నుంచి ఇంకా మోక్షం లభించలేదు. మైనింగ్ వ్యాపారులు లీజుకు తీసుకున్న భూములతోపాటు ప్రభుత్వ భూముల్లోనూ తవ్వకాలను జరుపుతూ సర్కారు ఖజానాకు గండికొడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అనుమతులు లేకున్నా అక్రమంగా గనులను తవ్వుతుండడంతో సర్కారుకు రూ.కోట్లలో నష్టం వస్తున్నది. లీజు గడువు పూర్తైనవారు, కొత్త వ్యాపారుల నుంచి వెయ్యికిపైగా దరఖాస్తులు వచ్చినా ఈ-వేలం విధానం రానున్నదని రెండేండ్లుగా దరఖాస్తులను పెండింగ్‌లోనే ఉంచారు. జిల్లాలో పెద్ద, చిన్న తరహా గనుల లీజు వల్ల ఈ ఆర్థిక సంవత్సరం రూ.113 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేయగా, ఇప్పటివరకు ప్రభుత్వానికి రూ.74 కోట్లు ఆదాయం సమకూరింది.

– వికారాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ)

# యువజనోత్సవాలకు వేళాయె..

- ఈ నెల 22న జిల్లాస్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యువజన, క్రీడా శాఖ
- అంతరించిపోతున్న ప్రాచీన కళలకు జీవం పోసేందుకు 9 విభాగాల్లో పోటీల నిర్వహణ
- ఎంపికైన కళాకారులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం
- సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఉత్సవాలు

8



## వాము సాగు..

# లాభాలు బాగు

**మార్కెట్‌లో ఫుల్ డిమాండ్.. వికారాబాద్ జిల్లాలో 2వేల ఎకరాల్లో సాగు**

సెంటర్ స్ప్రెడ్‌లో..

# అదృశ్యానికి అంచులో ప్రాచీన క్రీడలు

**గ్రామీణ ప్రాంతాల్లో ఆటలకు దూరమవుతున్న చిన్నారులు**

సెంటర్ స్ప్రెడ్‌లో..

